క్లుప్తంగా

ప్రమాద సూచిక ఏర్పాటు


రిబ్బన్‌లు కట్టిస్తున్న ఎంపీఓ తిరుపతిరెడ్డి

సాక్షి స్పందన

సారంగపూర్: మండలంలోని జామ్ నుంచి సాయినగర్‌కు వెళ్లే మార్గంలో రోడ్డు వర్షాకాలంలో కోతకు గురై ఓ వైపు ప్రమాదకరంగా మారింది. దీనిపై ఈ నెల 16న సాక్షిలో ఆదమరిస్తే అంతే శీర్షికన కథనం ప్రచురితమైంది. స్పందించిన ఎంపీఓ తిరుపతిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి అశోక్ గురువారం ప్రమాదకర ప్రాంతం వాహనచోదకులకు తెలిసేలా ప్రమాద సూచికగా రిబ్బన్లు కట్టించారు. మరమ్మతులు చేసి సమస్య పరిష్కరించాలని ప్రజలు పేర్కొంటున్నారు.

ఇసుక ట్రాక్టర్‌కు జరిమానా

నర్సాపూర్(జి): అనుమతుల్లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే వాల్టా చట్టం కింద కేసులు నమోదు చేస్తామని తహసీల్దార్ సోమ శ్రీనివాస్ తెలిపారు. నర్సాపూర్ (జి)సుద్దవాగు నుంచి అనుమతి పత్రాల్లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను గురువారం పట్టుకుని రూ.5 వేల జరిమానా విధించినట్లు తహసీల్దార్ పేర్కొన్నారు.

లైటింగ్‌కు మరమ్మతులు


మరమ్మతులు చేపడుతున్న సిబ్బంది

సాక్షి స్పందన

నర్సాపూర్(జి): విద్యుత్ సుందరీకరణలో భాగంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్, హైమాస్ట్ దీపాలు పగటిపూట వెలుగుతున్నాయి. దీనిపై ఈనెల 16న సాక్షిలో 'నర్సాపూర్ (జి)లో పగటిపూట వెలుగులు' శీర్షికన కథనం ప్రచురితమైంది. స్పందించిన స్పెషల్ ఆఫీసర్, ఎంపీఓ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం సిబ్బంది ఇంటర్ లైటింగ్, హైమాస్ట్ లైట్ కేబుల్‌కు మరమ్మతులు చేసి పగలు వెలగకుండా సరి చేశారు.

కోరం లేక మండల సమావేశం వాయిదా

కుభీర్: మండల పరిషత్ కార్యాలయంలో గురువారం జరగాల్సిన కుభీర్ మండల సర్వసభ్య సమావేశాన్ని కోరం లేక వాయిదా వేసినట్లు ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. త్వరలో మళ్లీ సమావేశం నిర్వహించే తేదీని ప్రకటిస్తామని పేర్కొన్నారు.

బాల్యవివాహాలు అడ్డుకోవాలి


మాట్లాడుతున్న సూపర్‌వైజర్ లక్ష్మీ విశారద

కుంటాల: బాల్యవివాహాలను ప్రోత్సహించకుండా అడ్డుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీ విశారద పేర్కొన్నారు. గురువారం మండలంలోని సూర్యాపూర్ అంగన్వాడీ కేంద్రంలో మిషన్ శక్తి జెండర్ ఆ ధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. మహిళల హక్కులు, గృహహింస చట్టం, లింగ వివక్ష, సమానత్వం, సైబర్ నేరాలు వివరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజు, మిషన్‌శక్తి జెండర్ స్పెషలిస్ట్ మౌనిక, మమత, అంగన్‌వాడీ టీచర్ పద్మ, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

పనులు పరిశీలన

కుంటాల: మండలంలోని విఠాపూర్ పాఠశాలలో కొనసాగుతున్న పనులను గురువారం ఎంపీడీవో ఎంఏ.రహీం పరిశీలించారు. నాణ్యతతో తాగునీరు, మూత్రశాలలు, మరుదొడ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని కోరారు. వారి వెంట హెచ్ఎం సాయినాథ్, పంచాయతీ కార్యదర్శి కవిత, కారోబార్ లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

మొక్కలను కాపాడాలి


నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీవో

లోకేశ్వరం: నర్సరీలోని మొక్కలకు నీరందించి కాపాడాలని ఎంపీడీవో సోలమాన్‌రాజ్ అన్నారు. గురువారం మండలంలోని అబ్దుల్లాపూర్, జోహర్‌పూర్, పంచగుడి గ్రామాల్లోని నర్సరీలను ఎంపీడీవో పరిశీలించి మాట్లాడారు. పిచ్చిమొక్కలను తొలగిస్తూ.. ఉదయం, సాయంత్రం మొక్కలకు నీరందించాలని సిబ్బందికి సూచించారు. వారి వెంట గ్రామ కార్యదర్శులు ఉన్నారు.

సమస్యల్లో కాలనీలు

- ప్రియదర్శినినగర్‌లో సీసీరోడ్లు, డ్రెయినేజీలు కరువు
- పేరుకుపోతున్న చెత్తాచెదారం
- పట్టించుకోని మున్సిపల్ అధికారులు
- వసతుల్లేక కాలనీవాసులకు తిప్పలు


ఖాళీ స్థలంలో ఏపుగా పెరిగిన పిచ్చిమొక్కలు, నిలిచిన మురుగు నీరు


కందకంలో నిండిన చెత్తాచెదారం

నిర్మల్‌టౌన్: మున్సిపాలిటీలోని పలు కాలనీల్లో పరిశుభ్రత కరువైంది. జనావాసాల్లో ఉండే ఖాళీస్థలాలు పిచ్చిమొక్కలు, చెత్తాచెదారంతో నిండిపోయాయి. పారిశుధ్యం అధ్వానంగా మారడంతో పందుల సంచారం పెరిగింది. దోమలు కూడా వ్యాప్తి చెందుతుండటంతో రోగాల బారిన పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. అంతర్గత రోడ్లు, డ్రెయినేజీలు లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నామని.. అధికారులు, పాలకులు స్పందించి కాలనీల్లో సౌకర్యాలు కల్పించాలని వేడుకుంటున్నారు.

ప్రియదర్శిని నగర్ కాలనీలో...

మున్సిపాలిటీలోని 34వవార్డు పరిధి ప్రియదర్శిని నగర్, ఎన్టీఆర్ మార్గ్ కాలనీల్లో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. డ్రెయినేజీలు లేకపోవడంతో మురుగునీరు, వర్షపునీరు రోడ్డుపైనే పారుతోంది.

చెత్తతో నిండిన కందకాలు..

కాలనీలోని కందకాలు చెత్తాచెదారంతో నిండిపోవడంతో దుర్గంధం వస్తోంది. దీంతో చుట్టుపక్కల ఇళ్ల వారు ఇబ్బంది పడుతున్నారు. కాలనీ ప్రధాన మార్గంలో మాత్రమే సీసీ రోడ్లు వేశారు. అంతర్గత రోడ్లు గుంతలమయంగా మారడంతోపాటు కంకర తేలి ప్రమాదాలకు కారణమవుతున్నాయి. దీంతో వాహనాలు సైతం కొంతకాలానికే మెకానిక్ షెడ్ల వద్దకు వెళ్లడంతో ప్రజలకు అదనపు ఖర్చు తప్పడం లేదు. కాలనీవాసులు సొంతంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నప్పటికీ ప్రభుత్వము మాత్రం అభివృద్ధి పనులు చేపట్టడం లేదు.


కంకర తేలిన అంతర్గత రోడ్డు

అధికారులు స్పందించాలి..

తమ కాలనీల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని పలుమార్లు సంబంధిత అధికారులను కోరినా పట్టించుకోవడం లేదని ఆయా కాలనీల ప్రజలు వాపోతున్నారు. రాబోయే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుందని..ఈలోగా డ్రెయినేజీలు, రోడ్లు నిర్మించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

రోగాల బారిన పడుతున్నాం



పట్టణంలోని ప్రియదర్శినినగర్, ఎన్టీఆర్‌మార్గ్ కాలనీల్లో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలి. కందకాలు అపరిశుభ్రంగా మారడంతో దుర్గంధం వస్తుంది. దోమలు వ్యాప్తి చెందుతుండటంతో రోగాల బారిన పడుతున్నాం. రోడ్లు సరిగ్గా లేక ప్రజల ఆరోగ్యంతో పాటు వాహనాలు దెబ్బతింటున్నాయి.

– ఊరే స్వామి, ప్రియదర్శినినగర్ కాలనీ

డెంగీ నిర్మూలనలో భాగస్వాములవ్వాలి

లక్ష్మణచాంద: డెంగీ వ్యాధి నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావాలని పీహెచ్‌సీ వైద్యురాలు ప్రత్యూష పేర్కొన్నారు. జాతీయ డెంగీ దినోత్సవం పురస్కరించుకొని గురువారం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యురాలు మాట్లాడుతూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. రోగాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. శేషయ్య, యాస్మిన్, గంగామణి, శివకృష్ణ, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

సారంగపూర్: వర్షాకాలం నేపథ్యంలో ప్రజలు తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని వైద్యాధికారి వేదవ్యాస్ అన్నారు. గురువారం వైద్య సిబ్బంది, ఆశకార్యకర్తలు పీహెచ్‌సీ నుంచి గాంధీ చౌక్ వరకు డెంగీపై అవగాహన ర్యాలీ తీశారు. ఆయన మాట్లాడుతూ పనికిరాని ట్యూబులు, టైర్లలో నీరు నిలువకుండా శుభ్రం చేసుకోవాలని సూచించారు. ఆరోగ్య పర్యవేక్షకుడు కృష్ణమోహన్ గౌడ్, ఏఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు ఉన్నారు.


లక్ష్మణచాందలో ర్యాలీ తీస్తున్న డాక్టర్ ప్రత్యూష


సారంగపూర్‌లో ర్యాలీ తీస్తున్న వైద్యసిబ్బంది

భైంసాటౌన్: పట్టణంలోని అర్బన్ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో గురువారం జాతీయ డెంగీ దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా డెంగీ వ్యాధి నివారణపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీ తీశారు. ప్రతి మంగళ, శుక్రవారాల్లో డ్రై డేలో భాగంగా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని వైద్యాధికారి ఫిర్దోస్ సూచించారు. దోమలు వృద్ధి చెందకుండా నిల్వ నీటిని తొలగించాలన్నారు. డెంగీ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని పేర్కొన్నారు. డా కమలేశ్, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, యూపీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.


భైంసాలో..

రైతుల సమస్యలు పరిష్కరించాలి

- బీఆర్ఎస్ నాయకుల డిమాండ్

ఖానాపూర్: ఎన్నికల వేళ వరి ధాన్యం క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తామని ప్రకటించిన కాంగ్రెస్.. ఇప్పుడెమో కేవలం సన్నరకం వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామని రైతులను మోసం చేసేందుకు యత్నిస్తుందని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. గురువారం పట్టణంలోని జగన్నాథ్‌రావు చౌరస్తాలో పార్టీ పిలుపు మేరకు రాస్తారోకో నిర్వహించారు. కల్లబొల్లి మాటలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ.. ప్రజలకు ఇచ్చిన హామీలను మాత్రం విస్మరిస్తుందని ఆరోపించారు. రైతులు అధైర్యపడొద్దని.. అండగా ఉంటామని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో రాజగంగన్న, నారాయణరావు, సక్కారాం శ్రీనివాస్, అబ్దుల్ కలీల్, పుప్పాల గజేందర్, గౌరికార్ రాజు, సుమన్, ప్రదీప్, శ్రావణ్, బైరెడ్డి గంగారెడ్డి, నరేందర్‌రెడ్డి, గాండ్ల శంకర్, ఇర్ఫాన్, సాయిరాజ్, ఇందిర, కళావతి, రమేశ్, శ్రీమల్ల మహేశ్, రవి, అజయ్, తదితరులు ఉన్నారు.


ఖానాపూర్‌లో రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

భైంసాటౌన్: అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తోందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు గురువారం నియోజకవర్గ సమన్వయ కమిటీ నాయకులు విలాస్ గాదేవార్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈసందర్భంగా ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో కోమల్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ధాన్యం పండించే రైతులకు క్వింటాల్‌కు అదనంగా రూ.500 బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిర్మల్‌టౌన్: కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి రైతులను మోసం చేసిందని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మరుగొండ రాము అన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపుమేరకు గురువారం జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. అంతకుముందు ప్రొఫెసర్ జయశంకర్ చౌరస్తా నుంచి ర్యాలీగా ఆర్డీవో కార్యాలయానికి చేరుకున్నారు. కార్యక్రమంలో హాజ్ కమిటీ సభ్యులు నజీరొద్దీన్, చంద్రశేఖర్‌గౌడ్, కృష్ణారెడ్డి, చిన్నారెడ్డి, సుదర్శన్, నయీం, అక్రం, రిజ్వాన్, చవూస్, మహబూబ్, అనిల్, మహేందర్, శివాజీ, ఆకాశ్, విశాల్, సందీప్, దేవేందర్‌గౌడ్, అశోక్ రైతులు పాల్గొన్నారు.


భైంసాలో ఆర్డీవో కోమల్‌రెడ్డికి వినతిపత్రం అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అటెన్షన్ ప్లీజ్.. చెరువు కట్టకు మరమ్మతు చేయరూ..



లోకేశ్వరం: గతేడాది భారీ వర్షాలకు మండలంలోని రాజూర గోవింద్ చెరువుకట్ట కోతకు గురై ప్రమాదకరంగా మారింది. రాజూర నుంచి గడ్‌చాందకు ఈ కట్టపై నుంచే ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. రాబోయే వర్షాకాలంలో చెరువు నిండే అవకాశం ఉంది. అధికారులు చెరువు కట్టకు మరమ్మతులు చేయించాలని ప్రయాణికులు, రైతులు కోరుతున్నారు.

ప్రశ్నించాల్సిన అధికారి: శ్రీకాంత్, ఇరిగేషన్ ఏఈ, ఫోన్: 95504 82312

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

భైంసాటౌన్: భైంసా విద్యుత్ సబ్ డివిజన్ ప రి ధిలోని పలు మండలాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని డీఈఈ శ్రీనివాస్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 63వ టవర్‌పై సమస్య తలెత్తడంతో మరమ్మతులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ కారణంగా భైంసా, ముధోల్, కుభీర్, తానూర్ మండలాల్లో ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని పేర్కొన్నారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

ఉదయం ఏడు నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు..

కుంటాల:మండలంలోని లింబా(కె), ఓలా సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏఈ శివప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని..వినియోగదారులు సహకరించాలని కోరారు.

'ఆస్పత్రికి వెళ్లే దారిలో దుకాణాలు వద్దు'

ఖానాపూర్: పట్టణంలో ప్రతి బుధ, ఆదివారాల్లో నిర్వహించే వారసంతలో అంబేద్కర్ చౌరస్తా నుంచి ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే మార్గంలో రోడ్డుకు ఇరువైపులా చిరువ్యాపారులు దుకాణాలు ఏర్పాటు చేయొద్దని తహసీల్దార్ శివరాజ్ అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ చిన్నం సత్యం, ఎస్సై లింబాద్రి, వైస్‌చైర్మన్ కావలి సంతోష్, కమిషనర్ మనోహర్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. రోడ్డుకు ఇరువైపులా కూరగాయల దుకాణాలతోపాటు తోపుడుబండ్లను ఏర్పాటు చేయడం ద్వారా అంబులెన్స్ వెళ్లేందుకు ఇబ్బంది అవుతుందన్నారు. సకాలంలో అంబులెన్స్ వెళ్లకుంటే క్షతగాత్రులకు ఇబ్బంది అవుతందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎప్పటిలానే వారసంతను అంగడి బజార్‌లో నిర్వహించాలన్నారు. అక్కడ స్థలం సరిపోకుంటే మున్సిపల్ కార్యాలయం వరకు.. ఇటు దిలావర్‌పూర్ వెళ్లే చౌరస్తా వరకు దుకాణాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రజలు, వ్యాపారులు సహకరించాలని కోరారు. సమావేశంలో సురేశ్, ఆర్ఐ రాజేశ్వర్ తదితరులు ఉన్నారు.


మాట్లాడుతున్న తహసీల్దార్ శివరాజ్

ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకోవాలి

భైంసాటౌన్: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకుని కష్టపడి చదవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు, ప్రజాట్రస్ట్ చైర్మన్ బి.మోహన్‌రావుపటేల్ అన్నారు. పట్టణంలోని కిసాన్‌గల్లి శ్రీసరస్వతి శిశుమందిర్ విద్యార్థులు పలువురు పదో తరగతిలో 10 జీపీఏ సాధించారు. ఈ మేరకు గురువారం విద్యార్థులను సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల విభాగ్ సహ కార్యదర్శి దామోదర్, జిల్లా కార్యకారిని సభ్యులు పురస్తు గోపాల్‌కిషన్, అల్లకొండ రాజేశ్వర్, ఆకుల గోపాల్‌దాస్, ఆచార్యులు భోజన్న, గంగాధర్ ఉన్నారు.


విద్యార్థిని అభినందిస్తున్న మోహన్‌రావుపటేల్

తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

కుభీర్: గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేకాధికారి మనోహర్ అన్నారు. గురువారం మండల పరిషత్ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో ప్రత్యేకాధికారి సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో పాఠశాలల్లో చేపట్టే పనులను బడుల పున:ప్రారంభానికి ముందే పూర్తి చేయాలని కోరారు. పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి గ్రామాల్లో సమస్యల్లేకుండా చూడాలని పేర్కొన్నారు. సమావేశంలో మండల ఉపాధ్యక్షులు మోహినొద్దీన్, ఎంపీడీవో శ్రీనివాస్, పంచాయతీరాజ్ డీఈ సురేశ్, ఏఈ తైఫిక్, భగీరథ ఏఈ రాజన్న, ఎంపీవో గోవర్ధన్, ఎంపీటీసీలు దేవిదాస్, పోసాని, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న అధికారులు

ప్రజాట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సన్మానం

ముధోల్: మండల కేంద్రంలోని రబీంద్ర పాఠశాలలో పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గురువారం ప్రజాట్రస్ట్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు మోహన్‌రావుపాటిల్ సన్మానించారు. పాఠశాలకు చెందిన ఎనిమిది మంది 10జీపీఏ సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డీఈవో రవీందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ సాయినాథ్, కరస్పాండెంట్ రాజేందర్, డైరెక్టర్ పోతన్నయాదవ్, చైర్మన్ భీంరావుదేశాయి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ స్తంభాలు


చేనులో స్తంభం ఒరగడంతో వేలాడుతున్న తీగలు

- భయాందోళనలో రైతులు

ముధోల్: ఇటీవల ఈదురుగాలులతో కూడిన వర్షాలకు మండల కేంద్రంలోని వ్యవసాయ చేన్లలో ఉన్న విద్యుత్ స్తంభాలు ఒకవైపు వంగి ప్రమాదకరంగా మారాయి. వర్షాకాలం సమీపిస్తుండటంతో రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమవుతున్నారు. విద్యుత్ తీగలు చేతికి తగిలే ఎత్తులో ఉండటంతో ఎప్పుడే ప్రమాదం జరుగుతుందోనని రైతులు భయాందోళన చెందుతున్నారు. స్తంభాలు ఒకవైపునకు ఒరిగాయని విద్యుత్ అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని మండవాసులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వర్షాలు పడకముందే వ్యవసాయ భూముల్లో విద్యుత్ స్తంభాలు, తీగలు సరిచేస్తే రైతులు, పశువులకు ప్రమాదం జరగకుండా ఉంటుంది.



ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయండి

నర్సాపూర్(జి): కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతం చేయాలని తహసీల్దార్ సోమ శ్రీనివాస్ పేర్కొన్నారు. మండలంలోని నందన్‌లో డీసీఎంఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణశాఖ అకాల వర్షాలు కు రుస్తాయని ప్రకటించిందని.. రైతులు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. పంట కుప్పలపై టార్పాలిన్లు కప్పి ఉంచాలని సూచించారు. తూకం వేసిన ధాన్యం బస్తాలను వెంటనే మిల్లులకు తరలించాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్ఐ వేణుగోపాల్, సెంటర్ నిర్వాహకుడు ప్రవీణ్‌పాటిల్, రైతులు పాల్గొన్నారు.


కేంద్రంలో పరిశీలిస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్

పూజలు

కుంటాల: మండలంలోని కల్లూర్ సాయిబాబా ఆలయంలో గురువారం భక్తులు పూజలు నిర్వహించారు. బా బాకు మంగళస్నానం, అభిషేకం, అలంకరణ, గోపూజ చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.